
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523
తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 248 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 18-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు

## నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**- మెట్రో మొదటి దశ టేకోవర్, ఇతర అంశాలపై చర్చ - రాష్ట్రంలో వీబీజీ రామ్‌జీ అమలుపైనా చర్చించే అవకాశం**



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా మెట్రో రెండో దశ నిర్మాణం, మొదటి దశ టేకోవర్ అంశాలపై ఒక నిర్ణయం తీసుకోనున్నారు. వానాకాలం సీజన్, ఖరీఫ్ సాగు అంశాలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల గురించి చర్చించనున్నారు. ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు అనుమతి తీసుకువచ్చే విషయం మంత్రివర్గ భేటీలో కీలకాంశంగా ఉంది. వీటితో పాటు కొత్త చట్టం ప్రకారం వీబీజీ రామ్‌జీ ప?థకాన్ని రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా నిర్వహించాల్సిన తీరుపైనా ఈ భేటీలో చర్చించనున్నారు. ప్రస్తుత పనులు పూర్తయ్యే వరకు వందశాతం నిధులు కేంద్రమే భరించాలని, కొత్త పథకం అమలును కనీసం రెండు నెలలు వాయిదా వేయాలని కేంద్రాన్ని కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




**న్యూయార్క్, జూన్ 18:** శాంతి ఒప్పందంపై అమెరికా, ఇరాన్ దేశాలు సంతకాలు చేశాయి. బుధవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ శాంతి ఒప్పందంపై డిజిటల్‌గా సంతకాలు చేశారు. నిన్నటి నుంచే శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చింది. 3 నెలల పాటు సాగిన యుద్ధం ముగియటంతో పాటు.. అతి త్వరలో హోర్ముజ్ జలసంధి తెరుచుకోనుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీ7 సదస్సులో పాల్గొనడానికి ఫ్రాన్స్ వెళ్లారు. బుధవారం ఫ్రాన్స్‌లోని వర్సైల్లెస్ ప్యాలెస్ లోపల శాంతి ఒప్పందంపై సంతకం చేశారు. శాంతి ఒప్పందంపై సంతకం చేసిన విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా మీడియాకు వెల్లడించారు. ప్యాలెస్ నుంచి బయటకు వెళ్లిపోతున్న సమయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సంతకం చేయటం అయిపోయింది. ఇప్పుడే వర్సైల్లెస్‌లో ఒప్పందంపై సంతకం చేశాను' అని చెప్పుకొచ్చారు.




**- సింగపూర్ నుంచి రాగానే ఉప ముఖ్యమంత్రి, సీఎస్, డీజీపీ, నిఘా చీఫ్, కమిషనర్‌తో భేటీ - సాయికృష్ణ, సీఐ ఒకే కులంవారు - ఆచూకీ కోసం పది ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామన్న పోలీసు కమిషనర్ - కోర్టు విచారణ ఈ నెల 29కి వాయిదా**

**అమరావతి, జూన్ 17 (వన్‌నేషన్):** విజయవాడలోని కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో గాదె సాయికృష్ణ అదృశ్యం ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. లాకప్ డెత్ అని.. సాయికృష్ణను పోలీసులు కొట్టి చంపారంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాను ఆదేశించారు. సింగపూర్ పర్యటన ముగించుకుని బుధవారం మధ్యాహ్నం వెలగపూడిలోని సచివాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్‌చంద్ర లడ్డా, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, సాయికృష్ణ అదృశ్యం, లాకప్ డెత్ ఆరోపణలు, వాటి వెనకున్న శక్తులు, కుల చిచ్చుకు జరుగుతున్న కుట్రలు, ఇతర పరిణామాలపై చర్చించారు. కేసులో పురోగతి, పోలీసుల పాత్ర, వాస్తవాలపై అ?ధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. డీజీపీ

2లో

## మున్నూరు కాపు భవనానికి 5 కోట్లు నిధులు మంజూరు చేస్తా

**-రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** కోకాపేట స్థలంలోని మున్నూరు కాపు భవనానికి త్వరలోనే 5 కోట్లు నిధులు మంజూరు చేసి ఈ నెలలోనే ప్రొసీడింగ్స్ ఇస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సామాజిక వర్గంలో కింది స్థాయి కుటుంబాలకు విద్యకు సహకారం అందించాలని ఆయన సూచించారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లకు రవీంద్ర భారతిలో సన్మాన సభ నిర్వహించారు. పురుషోత్తం అధ్యక్షత జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథి గా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నూతనంగా మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,అల్లం భాస్కర్ లకు బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమతరావు అభినందనలు తెలిపారు. బొమ్మ వెంకన్న దగ్గర విద్యార్థి నాయకుడిగా పని చేసిన రోజులు మంత్రి గుర్తు చేశారు. మున్నూరు

2లో

## విద్యుత్ ఉద్యోగులకు డీఏ పెంపు

**-1.621 శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం - 70,804 మంది ఉద్యోగులకు ప్రయోజనం - రికార్డు స్థాయి డిమాండ్ ఉన్నా నిరంతరాయ సరఫరా - 2035 నాటికి రెట్టింపు కానున్న విద్యుత్ డిమాండ్ - వర్షాకాలం వేళ విద్యుత్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలి - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** విద్యుత్ ఉద్యోగులకు డీఏ పెంచుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ సౌధలోని జెన్ కో ప్రధాన కార్యాలయంలో బుధవారం ఇంధన శాఖ అధికారల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ సంస్థల ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు ఈ ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా డీఏను పెంచే ప్రతిపాదనకు డిప్యూటీ సీఎం పచ్చ జెండా ఊపారు. విద్యుత్ ఉద్యోగులకు 1.621 శాతం మేర డీఏను పెంచుతూ ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో విద్యుత్ ఉద్యోగుల డీఏ 17.651% నుంచి 19.272% కి చేరినట్లు అయింది. ఈ డీఏ పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు సుమారు రూ. 9.35 కోట్ల

6లో

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమాలో
# అన్నా-అక్క మెంటార్‌షిప్ ఇంటర్న్‌షిప్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నా--అక్క మెంటార్‌షిప్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం--2026 శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమాలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి నవాబ్ షా ఆలం ఇంజినీరింగ్ కళాశాల, హైదరాబాద్‌కు చెందిన శ్రీ అబ్దుల్ రౌఫ్ మాస్టర్ ట్రైనర్ (రిసోర్స్ పర్సన్‌గా) హాజరై విద్యార్థులకు శిక్షణ అందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) మరియు డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాల ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డిగ్రీ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించే అవకాశం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను డిజిటల్ రంగంలో సాధికారులుగా తీర్చిదిద్దడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. శ్రీ అబ్దుల్ రౌఫ్ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ సాధనాల వినియోగం, అభివృద్ధి చెందుతున్న ఆధునిక



సాంకేతికతలు మరియు సాంకేతికతను సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థవంతంగా బోధన నిర్వహించి పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారులు, అధ్యాపకులు మరియు ఇంటర్న్ విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడానికి తమ సిద్ధతను వ్యక్తం చేశారు. అన్నా--అక్క మెంటార్‌షిప్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ద్వారా డిగ్రీ విద్యార్థులు సమీప ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ అక్షరాస్యత మరియు డిజిటల్ సాధనాల వినియోగంపై బోధన అందించనున్నారు.

## లింగంపల్లి డివిజన్, ఆరంభ్ టౌన్ షిప్‌లో
# బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం

**గౌతమ బుద్ధుడు బోధించిన శాంతి, అహింస, సమానత్వం మరియు మానవతా విలువలు సమాజానికి ఆచరణీయమైన మార్గదర్శకాలు**

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17(వన్ నేషన్):** బుధవారం లింగంపల్లి డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప, ఆరంభ్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధించిన శాంతి, అహింస, సమానత్వం





మరియు మానవతా విలువలు సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమైన మార్గదర్శకాలని, జీవితంలోని బాధలను చూసి, వాటికి పరిష్కారం కనుగొనే ప్రయత్నంలో రాజభవనాన్ని విడిచి తపస్సు చేసి , అనేక సంవత్సరాల ధ్యానం తర్వాత ఆయనకు జ్ఞానోదయం కలిగిందని, మన కోరికలే బాధలకు కారణమని, మంచి ఆలోచనలు మరియు మంచి పనుల ద్వారా సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన బోధనల ద్వారా మన తెలుసుకోవచ్చన్నారు, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిస్తున్నానన్నారు,ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ ,విజయలక్ష్మి,అజయ్, రమేష్, నరసింహ, శ్రీనివాస్, బసవయ్య, జ్యోతి, మీనమ్మ, లక్ష్మి, రాజమణి, మొదలగు వారు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు భవనానికి 5 కోట్లు నిధులు మంజూరు చేస్తా

(1వ పేజీ తరువాయి)

కాపు సమాజానికి కరీంనగర్, వేములవాడలో సత్రాలు కాచిగూడలో విద్యార్థుల కు హాస్టల్ నిర్మించుకోవడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఇటీవల జరిగిన కులసర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు పరిశీలిస్తే ఎక్కడైతే మంచి చదువులు చదివారో ఆ కుటుంబాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. మున్నూరు కులానికి సంబంధించిన హక్కుల కోసం కొట్లాడతా అని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేసి మున్నూరు కాపు ఐక్యం చేయాలన్నారు. రాజకీయాలు అతీతంగా మున్నూరు కాపు లు ఐక్యంగా ఉండాలన్నారు. వీహెచ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం విద్య కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కులాలకు ప్రాధాన్యత కల్పించి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. మున్నూరు కాపు భవనానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నేతలు శ్యామ్ మోహన్, లక్ష్మణ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంప్ పై మెరిసిన భాగ్యనగరం

## - ఘనంగా డబ్ల్యుఈఈడబ్ల్యు గాలా, ఫ్యాషన్ షో




**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** నగరంలో ఉన్న హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించిన 'వరల్డ్ ఈవెంట్స్ ఎకానమీ వీక్' (డబ్ల్యుఈఈడబ్ల్యు) 2026లో భాగంగా గాలా నైట్, ఫ్యాషన్ షో నిర్వహించారు. తెలంగాణ టూరిజం, హైటెక్స్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) నిర్వహించిన ఈ గ్రాండ్ ఈవెంట్‌కు రామోజీ ఫిల్మ్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి విజయేశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీసీఈఐ ప్రెసిడెంట్ ఏ బలరాం బాబు మాట్లాడుతూ ఈవెంట్స్ పరిశ్రమలో ఇదొక అత్యుత్తమమైన రోజు అన్నారు. ఈ రంగంలోని వివిధ భాగస్వాములను ఒకే తాటిపైకి తీసుకురావడంతో ఈవెంట్ డెస్టినేషన్‌గా హైదరాబాద్‌కు పెరుగుతున్న ఖ్యాతిని ఇది చాటి చెప్పిందన్నారు.





ఈ కార్యక్రమం ఇంతగా విజయవంతం కావడానికి టీసీఈఐ సభ్యుల అంకితభావమే కారణమన్నారు. పక్కా ప్రణాళిక వల్లే ఇది సాధ్యమైనందన్నారు. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు మరింతగా పెరిగాయన్నారు.

ఆసక్తిగా ఎదురుచూసిన రెడ్ కార్పెట్, డాజిల్ ఫ్యాషన్ షో ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఈవెంట్ కు విచ్చేసిన వారందరికి మరపురాని అనుభూతిని మిగిల్చింది. టీసీఈఐ సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఈ రెడ్ కార్పెట్ వాక్, ఫ్యాషన్ షోకేస్‌లో పాల్గొన్నారు. ఆత్మవిశ్వాసంతో తమదైన శైలిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా ఆరు ప్రముఖ డిజైనర్ బ్రాండ్లు నిలిచాయి. అవి మై పర్‌ఫెక్ట్ ఫిట్, అనూష రెడ్డి, లేబుల్ రచన ఈదం, సువర్ణ మందిర్ - రాజ్ సారేపల్లి, వసుంధర డిజైన్ హౌస్, లగ్నం ఉన్నాయి. ప్రతి డిజైనర్ సంప్రదాయం, హస్తకళా నైపుణ్యం, ఆధునిక కలయికతో రూపొందించిన ప్రత్యేక కలెక్షన్లను ప్రదర్శించారు. ఇది ర్యాంప్‌ను సృజనాత్మకతతో నింపింది. ఈ ఫ్యాషన్ షో అంతర్జాతీయ ఫ్యాషన్ వీక్‌లను తలపించింది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259.

## ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న
# రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (వన్ నేషన్):** బుధవారం కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో చక్కటి భవనాన్ని నిర్మించి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో చక్కటి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. స్కూల్ యాజమాన్యం కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తూ తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం DR దినేష్ భరత్, రేఖ, విజయలక్ష్మి, అమీర్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# సాయికృష్ణ అదృశ్యంపై సీఎం సీరియస్

(1వ పేజీ తరువాయి)

బదులిస్తూ.. కృష్ణలంక సీఐ నాగరాజును వీఆర్‌కు పంపామని చెప్పారు. ఘటన తీవ్రత దృష్ట్యా సీఐని తక్షణమే సస్పెండ్ చేయాలని భేటీలో నిర్ణయించారు. సీనియర్ ఐపీఎస్ అధికారితో నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలతో కూడిన నివేదిక ఇవ్వాలని సీఎం స్పష్టంచేశారు. ఈ ఘటనలో ఎవరి పాత్ర ఉన్నా ఉపేక్షించబోనని, శాఖాపరమైన, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ వ్యవహారానికి కులం రంగు పులిమి శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులను ఎలా ఎదుర్కోవాలనే విషయమై ఉపముఖ్యమంత్రి, పోలీసు ఉన్నతాధికారులతో సీఎం చర్చించినట్లు సమాచారం.

## డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది నిరుపేదలు, అవసరమైన ప్రజలు మరియు ప్రయాణికులకుజీ ఉచితంగా భోజనం అందజేశారు. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలోని పేద మరియు అవసరమైన వర్గాలకు అండగా నిలవడం కోసం డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ తరచుగా అన్నదాన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన దాతలు, వాలంటీర్లు మరియు పాల్గొన్న అందరికీ సొసైటీ ఎక్సగ్యుటీ మెంబర్ జి.మాధవి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్.ఎం.టి హిల్స్ కాలనీలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమం



**శేర్లింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (వన్ నేషన్):** తెలంగాణ ప్రభుత్వం C.M.C ఆధ్వర్యంలో నగరాన్ని పరిశుభ్రంగా, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.టి హిల్స్ కాలనీలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, ఏ.ఈ., డి.ఈ., శానిటేషన్ విభాగం అధికారులతో కలసి పాల్గొన్న హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం , జ.వీ.జ నగరాన్ని చెత్త రహితంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు,కాలనీవాసులు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, జీహెచ్ఎంసీ సిబ్బంది సూచించిన విధంగా తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు,అలాగే కాలనీలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 23న బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం







**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (వన్ నేషన్):** ఈనెల 23వ తేదీన జరుగు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపద్యంలో సమావేశం జరుగు నరేన్ గార్డెన్స్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా BRS అధ్యక్షులు శంభీ పూర్ రాజు ,రాగిడి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు ,మజ్జిగ, భోజనాలు ఏర్పాట్లు సమావేశ ప్రాంగణం... అన్ని సక్రమంగా ఉండేటట్లు ఆర్గనైజేషన్ కమిటీకి తగిన సూచనలు చేశారు.. కార్యక్రమంలో ..మాజీ కార్పొరేటర్ లు కొమిరిశెట్టి సాయి బాబు, నవతా రెడ్డి...శేర్లింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ



**కర్నూలు డి కాసిం జూన్ 17 (వన్ నేషన్):** నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో నంద్యాల ఎంపీ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారీ ఆధ్వర్యంలో, నంద్యాల పార్లమెంటు లోని ఏడు నియోజకవర్గాలలో ఉన్నటువంటి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు మరియు దివ్యాంగుల సహాయక పరికరాలు, వస్తువులను నంద్యాల పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారు,జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ జి. నారాయణస్వామి గారు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి రయిస్ ఫాతిమా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి గారు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, నంద్యాల RDO విశ్వనాథ్గారు,నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు గారు తదితర టిడిపి నాయకులు దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యలపై వారి సంక్షేమంపై మాట్లాడుతూ నాలుగు కోట్ల రూపాయల నిధులతో దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న దివ్యాంగుల శ్రేయోభిలాషి, నంద్యాల ఎంపీ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదాలు తెలుపుతున్న డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు జిల్లా దివ్యాంగుల సీనియర్ నాయకులు డిపి మస్తాన్ వలి.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట్ డివిజన్‌లో పర్యటన









**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 17 (వన్‌నేషన్):** బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట్ డివిజన్లోని పర్యటించారు... ముందుగా బేగంపేట స్మశాన వాటిక పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు ..ప్రజలకు ఉపయోగపడే గ్రేవీ యార్డులో కూడా అసాంఘిక కార్యక్రమాలు జరగడం సిగ్గుచేటని.. ఆనాడు ఎంతో పోరాడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దామని ..నేడు కనీసం మొక్కలకు నీరు పోసేవారు కూడా కరువయ్యారు అని.. అంతేకాకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుచుకుని ఇక్కడ మౌలిక సదుపాయాలు మరియు శాంతి భద్రతలు పై దృష్టి సారించకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.. అనంతరం ప్రకాష్ నగర్ రాజదీజ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొని అసోసియేషన్ సభ్యులు అందించిన సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ను తీసుకువెళ్లి మల్కాజ్గిరి లో కలపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. దీనిని న్యాయపరంగా ఎదుర్కొని ప్రజలకు సౌకర్యవంతంగా అందుబాటులో తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు... అలాగే ఎస్. ఐ. ఆర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అడిగినట్టు తగిన గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కును కాపాడుకునే విధంగా చూసుకోవాలని తెలిపారు... అలాగే ఎవరైనా కొత్తగా పింఛన్లు మంజూరు చేసుకునే వాళ్ళు చేసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ లు అప్లై చేసుకునే వాళ్ళు నూతనంగా అప్లై చేసుకుంటే ఎవరైతే అర్హులు ఉంటారో వారికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అసోసియేషన్ సభ్యులు వారి కాలనీలో ప్రధానంగా ఎదుర్కొంటున్న వీధిలైట్లు, రోడ్ల సమస్యలు డ్రైనేజ్ సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా అధికారులకు వెంటనే పరిష్కరించే విధంగా సూచనలు చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి.. వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ అధికారులు.. డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్.. ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ ప్రెసిడెంట్ రాజయ్య,రఘునాథ్ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, జూన్ 17 (వన్‌నేషన్):** శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన హృదయనేత, మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిరంతర శ్రామికుడు, పరిపాలన సమర్థుడు ఆధునికతకు పట్టంకట్టే నాయకుడు తన విలువలు విజయంతో ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభి వృద్దే లక్ష్యంగా పనిచేస్తు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండే నాయకుడు శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సునీత రాము యాదవ్, మురుగేష్,చిన్న యాదవ్, నర్సింగ్, ఉపేందర్, నీలం సతీష్, , కాటంరాజు, బాబు పటేల్, సిద్ది రాములు, రాము యాదవ్,గంగాధర్ కృష్ణ, సైదులు, గణేష్, నరహరి, కరీం,రమేష్, భాగ్యనంద్, బిక్షపతి,, సతీష్, సిక్క ప్రభాకర్,శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, రాములు, రామకృష్ణ, ,నవీన్, కుమార్, కిరణ్, కొటేష్, అనిల్, వెంకటేష్, శ్రీకాంత్, చంద్రమౌళి, ఫరీద్, నర్సింగ్ రావు,లక్ష్మణ్, శ్రీధర్, శారద, అనిల్, సంతోష్ గుప్తా, తులసి సురేష్, మల్లేష్ యాదవ్, కిట్టు, రామచందర్, పిఎస్ శ్రీనివాస్, నర్సింగ్ రావు,శ్రీనివాస్,శ్రీకాంత్ యాదవ్, జంగా రాజు, బాబన్న, వెంకటేష్, వేణు యాదవ్, సురేష్,నరేష్, బాలకృష్ణ,ఉమేష్,వాసు, పాషా, శివ గౌడ్, మల్లేష్, సుమన్,వినీత్, జోగు శ్రీనివాస్, శంకర్, కృష్ణ, ప్రభాకర్, భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** బుధవారం నాడు సెక్రటేరియట్ లో రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, అభివృధి శాఖ సలహాదారులు వి.హనుమంతరావు కార్యాలయంలో ఆయనను కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి ఆయన సతీమణి నిర్మలా.. మంగళవారం విహెచ్ పుట్టిన రోజు ఉండగా సంగారెడ్డి పార్టీ కారిక్రమాల కారణంగా రాలేకపోయినందున నేడు విహెచ్ ను కలసి అభినందనలు తెలిపినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు..

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ - తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి యాతాకుల మధుసూదన్ జూన్ 17 (వన్ నేషన్) :** రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం అయ్యేలా సహకరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు. జూన్ 25 – జూలై 24వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని, 2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 24 – 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జులై 31న జాబితా ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా, ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు, మరియు డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు.

ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్–6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అయిన 01-10-2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్–8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. ప్రేమ్ రాజ్, రాజేశ్వర్ రావు, అంజాద్, ఐ ఎన్ సి, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ బిఆర్ఎస్, బి జె పి అభిద్, గోపి సి పి ఐ (ఎం) స్టాలిన్ బి ఎస్ పి తదితరులు పాల్గొన్నారు

## ఎల్.బి. నగర్‌లో రష్‌కేర్ హాస్పిటల్, ఎల్పీటీ మార్కెట్ యాజమాన్యం ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం






**హైదరాబాద్, జూన్ 17 (వన్ నేషన్) :** RUSH-CARE HOSPITALS మరియు LPT Market Management పరస్పర సహకారంతో ఎల్.బి. నగర్‌లోని LPT Market వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘనవిజయం సాధించింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, ఆర్థికంగా వెనుకబడిన అనేక మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను పొందారు. శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, రక్తపోటు మరియు మధుమేహ పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో Dr. Raj Paul Prakash Bhashyam, Dr. Kairam Sahithi Priya వైద్య సేవలు అందించగా, Dr. Ramu కార్యక్రమ నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించారు. రష్‌కేర్ హాస్పిటల్ మరియు ఎల్పీటీ మార్కెట్ యాజమాన్యం మధ్య ఉన్న సమన్వయం, పరస్పర సహకారం వల్లే ఈ శిబిరం విజయవంతమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఎల్పీటీ మార్కెట్ యాజమాన్యం అందించిన సహకారం ప్రశంసనీయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

శిబిరాన్ని వినియోగించుకున్న ప్రజలు రష్‌కేర్ హాస్పిటల్ మరియు ఎల్పీటీ మార్కెట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.



## తార్నాకలో అంతర్జాతీయ యోగా దినోత్సవ

# అవగాహన సదస్సు యోగా ప్రదర్శన





**ఎల్బీనగర్, జూన్ 17 (వన్ నేషన్) :** భారత ప్రభుత్వం వారి ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తు కు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డిఅన్నారం. '12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని' పురస్కరించుకుని సి. ఎస్. ఐ. ఆర్. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ తార్నాక సంస్థలో శాస్త్రవేత్తలకు, స్కాలర్స్ కు, సంస్థ సిబ్బందికి ప్రత్యేక యోగా అవగాహన 'కామన్ యోగా ప్రోటోకాల్' (CYP) ప్రదర్శన నిర్వహించారు. సంస్థ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ గారు మార్గదర్శకత్వంలో NIIMH ప్రత్యేక బృందం ఈ సంస్థను సందర్శించింది. ఈ కార్యక్రమమును ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్‌చార్జ్) డాక్టర్ జి. పి. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఆయుర్వేద) డాక్టర్ గోవింద్ రెడ్డి సమన్వయంతో నిర్వహించబడింది. ఈ బృందంలో డాక్టర్ బిస్వ రంజన్ దాస్ – రీసెర్చ్ (హోమియోపతి), డాక్టర్ అక్షయ్ తాండ్లే – సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఆయుర్వేద), శ్రీనివాసరావు లైబ్రేరియన్, డాక్టర్ సత్యవ్రత నందా రీసెర్చ్ అసిస్టెంట్ (సంస్కృతం) ఇతర సిబ్బంది ఉన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభంలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఆయుర్వేద) డాక్టర్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ.. అందరూ '12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ' కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, దీనిని ఒక దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. దైనందిన జీవితంలో ఆయుర్వేదం, క్రమం తప్పని యోగాభ్యాసం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ అందరినీ ఆయుర్వేద వైద్య విధానాన్ని అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 ప్రాముఖ్యతను తెలియజేశారు. బిస్వ రంజన్ దాస్ రీసెర్చ్ ఆఫీసర్ (హోమియోపతి), NIIMH సంస్థ గురించి వివరించారు. CSIR-IICT. డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ. నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, శారీరక దృఢత్వాన్ని రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగాను ప్రోత్సహించడంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ, మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా (MDNIY) CCRAS-NIIMH చేస్తున్న కృషిని అభినందించారు. డాక్టర్ అక్షయ్ తాండ్లే – సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఆయుర్వేద), సదస్సుకు హాజరైన వారికి యోగాపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. యోగా థెరపిస్ట్ ఎ. శ్రీనివాసులు సంస్థలో శాస్త్రవేత్తలకు, స్కాలర్స్ కు, సంస్థ సిబ్బందికి ఆసుపత్రి సిబ్బందితో 'కామన్ యోగా ప్రోటోకాల్' (CYP) ఆసనాలను ప్రత్యక్షంగా చేయించారు. ఈ సందర్భంగా హాజరైన సిబ్బందికి ఇన్స్టిట్యూట్ తరపున వాము, తమలపాకు, మాచిపత్రి, పిప్పలి, జలబ్రహ్మి ,శతావరి, ఇన్సులిన్ మొదలైన ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. దీనితో పాటు, ఆయుర్వేద జీవన విధానాలైన రుతుచర్య, దినచర్య, సమతుల్య ఆహారం, ఆయుర్వేద గృహ వైద్యం, స్వస్థవృత్తం, పంచకర్మ ప్రక్రియలపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో CSI.- IICT (సి. ఎస్. ఐ. ఆర్. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి , ఆనంద్ కుమార్ ( COA), శాస్త్రవేత్తలు స్కాలర్స్, ఆసుపత్రి వైద్యులు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సత్యవ్రత నందా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఘనంగా ప్రారంభమైన అభ్యాస ఇన్నోవేటివ్ స్కూల్



**బడంగ్‌పేట్, జూన్ 17 (వన్ నేషన్) :** బడంగ్‌పేట్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్యను అందించాలనే లక్ష్యంతో శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థాపించబడిన అభ్యాస ఇన్నోవేటివ్ స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీమతి, మాజీ మేయర్, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ ముఖ్య అతిథిగా పరిజాత నరసింహారెడ్డి హాజరై పాఠశాలను ప్రారంభించారు. శ్రీ సుదర్శన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ అసంపల్ రెడ్డి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీ శ్యాంసుందర్ రెడ్డి, కాలనీల అధ్యక్షులు, శ్రీ శ్రావణ్ కుమార్, డా. డా. పండు రామావత్, డా. సుభాష్ రాథోడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, అభ్యాస ఇన్నోవేటివ్ స్కూల్‌లో సీబీఎస్ఈ (CBSE) విధానంలో విద్యతో పాటు ఒలింపియాడ్ శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత విద్య, యాక్టివిటీ బేస్డ్ టీచింగ్ వంటి ఆధునిక విద్యా కార్యక్రమాలు విద్యార్థులకు అందించబడ నున్నాయని తెలిపారు. పిల్లలలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయ కత్వ లక్షణాలు, నైతిక విలువలు మరియు సృజనాత్మకత పెంపొందించే విధంగా పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. అభ్యాస ఇన్నోవేటివ్ స్కూల్ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ బడంగ్‌పేట్ మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యా సంస్థగా ఎదగాలని అతిథులు ఆకాంక్షిస్తూ యాజమాన్యాన్ని అభినందించారు.



Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# డబీర్‌పుర్‌లోని బీబీ ఫాతిమా అలవా ప్రధాన ఊరేగింపు కు ఏర్పాటు పూర్తి

**- మైనార్టీ శాఖ మంత్రి మహ్మామద్ అజారుద్దీన్**
**- మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ దటీలు సమర్పించి ప్రార్థనలు**



**హైదరాబాద్, జూన్ 17 (వన్ నేషన్):** మొహర్రం ధర్మం కోసం ప్రాణాలర్పించిన గొప్ప అమరవీరుల త్యాగాలను ప్రపంచమంతా స్మరించు కుంటుందని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేసి దటీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో మొహర్రం 10వ రోజు జరుపుకునే ప్రత్యేక ప్రతిష్టాత్మకంగా డబీర్‌పుర్ బీబీ ఫాతిమా ఊరేగింపుకు కావలసిన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం చేసిందని మమ్మద్ అజారుద్దీన్ తెలియజేశారు. అన్ని శాఖ ఉన్నతాధికారులు ఈ పది రోజు ఆశిర్ఖానాలలో ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికి అప్పుడు పర్యవేక్షిస్తూ పనులను చేయాలని ఆదేశించారు. యాఖుత్ పురా దర్వాజాలోని ఆశిర్ఖానాలోని పేర్లను సందర్శించి దటీలు సమర్పించారు. ఎమ్మెల్యే మీరాజ్ జఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ ఉల్ హసన్, ఎఫెండి, జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్‌ల్ కమిషనర్ కే.సత్యనా రాయణ, మీర్‌చౌక్ ఏసీపీ శ్యాంసుందర్, రెయిన్ బజార్ ఇన్‌స్పెక్టర్ నేతాజీ. అన్ని శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

అమరవీరుల సంతాపదినాలో మొహర్రం మొదటి రోజు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అల్లం ప్రతిష్టాపన అమరవీరుల సంతాపదినాలను మొదటి రోజు మొహర్రం ను పురస్కరించుకొని హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అల్లంను నెలకొల్పి భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలను నిర్వహించారు. బుధవారం డబీర్‌పుర్‌లోని బీబీ ఫాతిమా అలవా లో మోతావలి మహమ్మద్ ముజాఫిర్ హుస్సేన్ అలంధార్ కమార్ హుస్సేన్ రాజ్వీలు ప్రత్యేక ప్రార్థనల మజిలీస్ ను నిర్వహించి కర్బలాలో జరిగిన సంఘటనలను గుర్తుచేస్తూ రోదించారు. డబీర్‌పుర్‌లోని బీబీ ఫాతిమా అలవాలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అల్లం ప్రతిష్టాపనతో ప్రారంభమయ్యే అమరవీరుల సంతాపదినాలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వివిధ అంజుమండ్ల ప్రవక్తలతో మాతం జరుగుతుందని మహిళలు కోసం ప్రత్యేక మాతంను ప్రార్థనలను జరుపుకునే ఏర్పాట్లను చేసినట్టు వారు తెలియజేశారు. 27వ తేదీ రక్త సమర్పణ మాత్రంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించి అనంతరం ప్రధాన ఊరేగింపు హిందూ ముస్లింలు సంయుక్తంగా నిర్వహించు కుంటామని. రెండు వందల సంవత్సరాల క్రితం నిజాం సర్కారు ఏర్పాటు చేసిన ఉమ్మరే మాజామిన్? ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని ఇస్లాం సంప్రదాయ సిద్దంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి షియా ముస్లింలు కర్బలా అతరగా భావించే ప్రతిష్టాత్మకంగా డబీర్ పుర్ బీబీకా అలావాలో ఒక సారి ప్రార్థనలో పాల్గొనడం ఆనవాయితిగా వస్తుంది. హిందువులు తమ మొక్కుబడి నీ సమర్పించుకునేందుకు దట్టిలను సమర్పిస్తూ ఉంటారు.

## మొహర్రం చారిత్రక ప్రాముఖ్యత కర్బలా యుద్ధం

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొహర్రం మొదటి నెల నూతన సంవత్సరం. ఇస్లాంలో ఇది అత్యంత పవిత్రమైనది. ముహమ్మద్ ప్రవక్త మనవళ్లైన హసన్, హుస్సేన్ ల త్యాగాలను, కర్బలా యుద్ధంలో వారు చేసిన వీరమరణాన్ని స్మరిస్తూ జరుపుకుంటారు. మొహర్రం చారిత్రక ప్రాముఖ్యత:కర్బలా యుద్ధం ఇస్లాం చరిత్రలో కర్బలా మైదానంలో జరిగిన యుద్ధం అత్యంత విషాదకరమైనదని. ప్రవక్త ముహమ్మద్ మనవడు ఇమామ్ హుస్సేన్ ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు (మొత్తం 72 మంది అమరవీరులు) అన్యాయాన్ని ఎది రించి ప్రాణత్యాగం చేశారు.ఆషూరా దినంఈ త్యాగాలు జరిగిన ముహర్రం మాసంలోని 10వ రోజును 'ఆషూరా' అని అమరవీరుల సంతాపదినాలను పిలుస్తారు.

# టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో పూర్తి చేయాలి

**- దూదేకొండ లో నిర్మాణ దశలో ఉన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి..**



**కర్నూలు, జూన్ 17 (వన్ నేషన్):** టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.బుధవారం పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ సమీపంలోని కనకదిన్నె ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.యూనిట్‌లో కొనసాగుతున్న సివిల్ పనులు,యంత్రాల ఏర్పాట్లు,మౌలిక వసతుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురా వాలనే లక్ష్యంతో గత ఏడాది ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. యూ నిట్‌కు సంబంధించిన ప్రాథమిక, ద్వితీయ ప్రాసెసింగ్ విభాగాల సివిల్ పనులు పూర్తయ్యాయని, యంత్రాల కొనుగోలు కోసం ఇప్పటికే వర్క్ ఆర్డర్లు జారీ చేసినట్లు వెల్లడించారు.మరో రెండు నెలల్లో యంత్రాల ఏర్పాటు పూర్తయ్యి ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రధానంగా టమోటా కెచప్, టమోటా పల్ప్, టమోటా సాస్ తయారీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.టమోటా సీజన్ ముగిసిన అనంతరం మామిడి,అరటి,జామ వంటి పండ్ల ప్రాసెసింగ్‌కు అనుగుణంగా యూనిట్‌ను పని చేస్తుందని తెలిపారు.టమోటా ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టపోయే పరిస్థితులు తరచూ ఎదురవుతున్నాయని, అలాంటి సందర్భాల్లో రైతుల నుంచి టమోటాలను కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయడం ద్వారా వారికి గిట్టుబాటు ధర లభించేలా ఈ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రాసెసింగ్ అవసరా లకు అనుగుణంగా ఈ ప్రాంత రైతులు ఆయా రకాల సాగుపై దృష్టి సారిస్తున్నారని చెప్పారు.యూనిట్‌లో గంటకు 6 టన్నుల టమోటా పల్ప్ ఉత్పత్తి సామర్థ్యం ఉండగా,రోజుకు సుమారు 3 మెట్రిక్ టన్నుల కెచప్ తయారు చేయగల సామర్థ్యం ఉంటుందని వివరించారు. నెలకు సుమారు 1,200 మెట్రిక్ టన్నుల టమోటాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ కేంద్రం పనిచేయనుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి యూనిట్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో ఓబులేసు,తహసీల్దార్ రామేశ్వర రెడ్డి,ఏపీఎంఐపీడీ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేటలో బులెట్ దించుతాం...

**- మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది - అవసరమైతే సిద్దిపేటలోనే ఇల్లు కట్టుకుంటా... - హరీష్ రావును రాజకీయంగా ఓడిస్తాం: మైనంపల్లి హనుమంతరావు- సిద్దిపేటను ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి**





**గాంధీ భవన్, జూన్ 17 (వన్ నేషన్):** రానున్న మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. గాంధీభవన్ లో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ సిద్దిపేటలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, ఇవి కాంగ్రెస్ కార్యకర్తల ఎన్నికలని అన్నారు. 1995 తర్వాత కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోలేకపోయిందని, ఈసారి ఆ చరిత్రను తిరగరాయాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు 200 శాతం గుర్తింపు ఉంటుందని స్పష్టం చేసిన ఆయన, రానున్న ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం తాను పూర్తిస్థాయిలో పనిచేస్తానన్నారు. అవసరమైతే సిద్దిపేటలోనే ఇల్లు కట్టుకుని శాశ్వతంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. "మైనంపల్లి వెనక్కి తగ్గేది లేదు. మనమంతా కలిసి పనిచేస్తే సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే మా లక్ష్యం" అని అన్నారు.దబీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించిన ఆయన, గత పాలకులు ప్రజలను అభివృద్ధి పేరుతో మభ్యపెట్టారని ఆరోపించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. "పెయిడ్ లేబర్ మనకు అవసరం లేదు. కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం" అని వ్యాఖ్యానించారు. "మైనంపల్లి మాజీ ఎమ్మెల్యే కావచ్చు... కానీ కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పటికీ మాజీలు కాకూడదు" అని ఆయన పేర్కొనగా సమావేశంలో కార్యకర్తలు హర్షధ్వానాలతో స్పందించారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిద్దిపేటను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్మాత్మకంగా తీసుకుందని చెప్పారు. సిద్దిపేటలో విజయం సాధించాలంటే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. "సిద్దిపేటను ఒక రాజకీయ ప్రాజెక్టుగా తీసుకోవాలి. ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలి. హరీష్ రావును రాజకీయంగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాలి" అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కమిషన్ రాజకీయాలు పెరిగాయని ఆరోపించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు. సింగరేణి సంస్థ లాభాల్లోకి వెళ్లిందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలను మరింత బలోపేతం చేయాలని, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ సముచిత గుర్తింపు ఇస్తుందని, భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిద్దిపేట మున్సిపల్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని, అందుకోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేయాలని సిద్దిపేట మాజీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ భవాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఓబీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా స్కీమ్ తో

# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు

**పిఎం శ్రీ పథకం కింద జిల్లెల్లగూడా జెడ్పిహెచ్ఎస్ కు 33లక్షల నిధులు : శ్రీరాములు అందెల**



**బాలాపూర్, జూన్ 17 (వన్ నేషన్) :** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, మీర్‌పేట్ డివిజన్‌లో ఉన్న జిల్లెలగూడ పీఎం శ్రీ జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలను మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా స్కీమ్ పథకం కింద చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 21 పాఠశాలలు ఎంపికయ్యాయని, వాటిలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన ఆరు పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. జిల్లెలగూడ పీఎం శ్రీ జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు సంవత్సరాల కాలానికి 33లక్షలకు పైగా నిధులు కేటా యించబడినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, కరాటే శిక్షణ, క్రీడా సదుపాయాలు, సమ్మర్ క్యాంపులు, సీసీ కెమెరాలు తదితర ఆధునిక వసతులు కల్పించనున్నట్లు వివరించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆరు రోజుల మెనూను రూపొందించిందని తెలిపారు. వారంలో మూడు రోజులు గుడ్డు, అరటిపండు అందించడంతో పాటు రెండు రోజులు ఆకుకూరలతో కూడిన ఆహారం అందించాలని పాఠశాలలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య, పోషకాహారం అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు తులసి ముకేశ్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే శ్మశాన వాటిక అధ్వాన్నంగా మారింది

**- వసతుల ఏర్పాటుకు నిధులు**

**కేటాయించాలంటూ ఎమ్మెల్యేకి వినతి**



**బాలాపూర్, జూన్ 17 (వన్ నేషన్):** జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్ పేట్ సాయినగర్ కాలనీ స్మశాన వాటికలో కనీస వసతులు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆరు కాలనీల కాలనీవాసులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు కలసి వినతి పత్రం ఇచ్చి స్మశాన వాటికను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, సాయినగర్ కాలనీ స్మశానవాటిక పరిధిలోకి సుమారు ఆరు కాలనీలు వస్తాయని, నిత్యం ఎంతోమంది ఇక్కడికి అంత్యక్రియల నిమిత్తం వస్తుంటారని, అయితే, ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, అంత్యక్రియల అనంతరం మహిళలు స్నానాలు చేయడానికి ఇక్కడ కనీసం స్నానపు గదులు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరమని, అక్కడ ఉన్న బోరు పాడై నీటి వసతి కూడా లేక వాటర్ ట్యాంకర్లను అంత్యక్రియలు నిర్వహించుకునేవారు సొంతంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

గతంలో ఈ స్మశానవాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 1 కోటి రూపాయలను మంజూరు చేశారు. కానీ, అప్పటి అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల వైఫల్యం వల్ల ఆ నిధులు సద్వినియోగం కాకుండా వెనక్కి వెళ్ళిపోయాయని, ఆ తర్వాత మీర్ పేట్ కార్పొరేషన్ పాలకమండలి చివరి సర్వసభ్య సమావేశంలో, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మరో 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిన, మున్సిపల్ కార్పొరేషన్ల రద్దు, ఈ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి పరిధిలోకి చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆ నిధుల ప్రక్రియ కూడా నిలిచిపోయని, ప్రస్తుతం ఈ ప్రాంతం జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చినందున, ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మహిళలకు ప్రత్యేక స్నానపు గదుల నిర్మాణంతో పాటు, ఇతర కనీస మౌలిక వసతుల కల్పన కోసం తక్షణమే నూతన నిధులను మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు మరియు ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ 60వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యులు మాదారి రమేష్ (మాజీటెంపుల్ డైరెక్టర్), మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, అబ్బనమోని గోపి యాదవ్, సీనియర్ నాయకులు లప్ప లక్ష్మణ్, ఐతరాజువెంకటేష్ , బెల్లి మల్లేష్ యాదవ్, తమ్మడగోని రాధాకృష్ణ ముదిరాజ్, తొలిసూరి నర్సింహా యాదవ్, స్థానికులు వద్ది రజిని కాంత్ ముదిరాజ్, రామ కృష్ణ ముదిరాజ్ జక్కుల లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు.



# విద్యుత్ ఉద్యోగులకు డీఏ పెంపు

(1వ పేజీ తరువాయి)

అదనపు ఆర్థిక భారం పడనుంది. విద్యుత్ రంగ సంస్థల్లో పని చేస్తున్న మొత్తం 70,804 మంది సిబ్బంది, పెన్షనర్లు ఈ డీఏ పెంపు వల్ల ప్రయోజనం పొందనున్నారు. ఈ సమావేశంలోనే విద్యుత్ రంగ పనితీరును ఉప ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రధానంగా రాబోయో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యుత్ అధికారులు సన్నద్ధం కావాలని చెప్పారు. అలాగే రానున్న పదేళ్లను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ రంగ సంస్థల్లో మౌలిక సదుపాయాల కోసం పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ఆయన అధికారులుకు పలు సూచనలు చేశారు.

ఈ ఎండాకాలంలో రికార్డు స్థాయిలో గరిష్ట డిమాండ్ ఎదురైనా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూసిన అధికారులను, సిబ్బందిని ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది మార్చి 27న పీక్ డిమాండ్ 18,548 మెగావాట్లకు చేరిందన్నారు. అయినా సరఫరాలో అంతరయాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు, సిబ్బంది పని చేశారని ఆయన అన్నారు. అలాగే మార్చి 13, 2026 న అత్యధికంగా 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైనా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాబోయే దశాబ్ద కాలానికి సమగ్రమైన, దీర్ఘకాలిక విద్యుత్ ప్రణాళికను సిద్ధం చేయాలని విద్యుత్ రంగ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను విస్తరించాలని అన్నారు. రాష్ట్రంలో 2035-36 నాటికి పీక్ డిమాండ్ 34,137 మెగావాట్లకు చేరుకుంటుందని అంచనాగా చెప్పారు. ఈ ఏడాది నమోదైన పీక్ డిమాండ్ 18,548 మెగావాట్లకు దాదాపు రెట్టింపుగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా 2035-36 నాటికి వార్షిక విద్యుత్ అవసరాలు 1,52,626 మిలియన్ యూనిట్లకు (వీఖ) చేరుకుంటుందన్నారు.

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్ కోలు అత్యంత సంసిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు సూంచించారు. ప్రధానంగా క్షేత్రస్థాయి అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, తక్షణమే రంగంలోకి దిగి లోపాలను సరిచేయాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా సంభవించే విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్ కో సీఎండీ హరీష్, ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ పాటిల్, ట్రాన్స్మిషన్ డైరెక్టర్ సంపత్ కుమార్, ట్రాన్స్ కో ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శ్రీమతి లతా వినోద్ ఇతర విద్యుత్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఉప్పల్ బిల్డర్స్ అసోసియే షన్ సర్వసభ్య సమావేశం



**మేడిపల్లి /జూన్ 17 / వన్ నేషన్:** ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం మేడి పల్లి లోని తులిప్స్ గ్రాండ్ హోటల్లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అధ్యక్షత వహించగా, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రావు, ముఖ్య సలహాదారు మరియు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జేపీ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్మాణ రంగంలోని ప్రస్తుత సవాళ్లపై వారు పలు విలువైన సూచనలు చేశారు. సమావేశంలో ప్రధానంగా నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై విస్తృత చర్చ జరిగింది. సెంట్రింగ్ మరియు మేస్త్రి కార్మికుల సమ్మె కారణంగా పనులకు ఆటంకం కలగడం, TGSPDCL నుంచి బిల్డర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వం పట్టా భూములు మరియు రిజిస్టర్డ్ ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అంశాలను సభ్యులు లేవనెత్తారు. ఈ నిర్ణయాలు రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అసోసియేషన్ నాయకత్వం, ఈ సమస్యలను తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం లభించేలా కృషి చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. బిల్డర్ల ప్రయోజనాలను కాపాడటమే అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్గా వ్యవహరించిన TMT (Shree TMT) సంస్థ ప్రతినిధులకు అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్. కరుణాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సామ సతీష్ రెడ్డి, అడ్వైజర్ రమేష్, కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి, రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డితో పాటు అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు బిల్డర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్తా కథనం మీకు సరిపోతుందా లేదా ఇందులో ఏవైనా మార్పులు చేయాలా?

# సౌత్ కమలానగర్ కాలనీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి: తుంగతుర్తి రవి



**మేడిపల్లి /జూన్ 17 / వన్ నేషన్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, 9వ డివిజన్, సౌత్ కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఇటీవల కొలువుదీరింది. కాలనీ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ నూతన కమిటీని ఎన్నుకున్నా రు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకం గా శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధిలోనూ, స్థాని క ప్రజా సమస్యల పరిష్కారం లోనూ తమ వంతు సహకారాన్ని నిరంతరం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం సమిష్టి కృషితో సౌత్ కమలానగర్ కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నూతన కార్యవర్గం కాలనీ వాసులకు పిలుపునిచ్చింది.ఈ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కోకల ప్రకాష్ గుప్తా, జనరల్ సెక్రటరీగా డీ.ఎస్. నాయక్, ట్రెజరర్గా మార్క్ వెంకటేశం ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా గుత్తికొండ వెంకటేష్, మహమ్మద్ మాసం అలీ, జాయింట్ సెక్రటరీలుగా టి. రామారావు, ఏ. నరేందర్, కల్చరల్ సెక్రటరీగా వి. నిరంజ న్ మల్లేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కృష్ణ కిషోర్, పవన్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే, అడ్వైజర్లుగా హేమంత్ రెడ్డి, పరమేష్ గౌడ్, ఉపేందర్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి. నరేందర్ రెడ్డి, సీహెచ్. యాదగిరి, శ్రీనివాసచారి, నవీన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కిషోర్, నర్సింహా మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# ఉప్పల్ బిల్డర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**




**మేడిపల్లి /జూన్ 17 /వన్ నేషన్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలోని తులిప్స్ గ్రాండ్ హోటల్లో ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అధ్యక్షతన, జనరల్ సెక్రటరీ సామ సతీష్ రెడ్డి సమన్వయంతో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో బిల్డర్స్ పాల్గొన్నారు. సమావేశానికి తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రావు, ముఖ్య సలహాదారులుగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జేపీ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా సెంట్రింగ్, మేస్త్రి కార్మికుల సమ్మె ప్రభావం, టీజీఎస్పీడీసీఎల్ శాఖ నుంచి బిల్డర్లకు ఎదురవుతున్న వివిధ ఇబ్బందులు, అలాగే ఇటీవల ప్రభుత్వం పట్టా భూములు, రిజిస్టర్డ్ ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# సమాచార హక్కు చట్టం అనేది జవాబుదారితనం

## పౌరులకు బ్రహ్మాస్త్రం ప్రజలకు మహా ఆయుధం పౌరులకు చట్టాల పైన అవగాహన కల్పించడం ప్రజాధనాన్ని కాపాడడం



**హైదరాబాద్, జూన్ 17 (వన్‌నేషన్):** సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ఉంటూనే ప్రభుత్వ అధికారుల కార్య నిర్వహణలో అవినీతి జరగకుండా నిరోధించడంలో వీధి నిర్వహణ సక్రమంగా జవాబుదారితనాన్ని అవలంబించడం ఎంతో మేలు పడుతుంది ఈ సమాచార హక్కు చట్టం ప్రభుత్వంతో ప్రజల భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు 2005 లో ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయంలో చీకటి ముసుగులో చేసే అన్ని పనులకు అడ్డుకట్ట వేసింది రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఆర్టిఐ దేశ చరిత్రలో ఒక మైలు రాయి వంటిది ప్రభుత్వ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు నిర్లక్ష్యం అధికారుల అధికార దుర్వినియోగం వెలుగులోకి తీసుకురావడానికి ఈ చట్టం సామాన్య పౌరుడికి రాజ్యాంగబద్ధమైన అస్త్రంగా మారింది ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల గడప తొక్కిన సమాచారం దొరకని పరిస్థితి ఉండేది కానీ ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత అటెండర్ నుండి కలెక్టర్ వరకు గ్రామపంచాయతీ నుంచి సచివాలయం వైపు ప్రజా సమాచారాన్ని అడిగే హక్కు ప్రతి పౌరుడికి లభించింది ఫలితంగా వేలాది అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి ప్రజాధనం దుర్వినియోగం నకిలీ బిల్లులు అక్రమ నియమకాలు సంక్షేమ పథకాలలో జరిగిన అవగతవకలు కాంట్రాక్టర్లు వడ వ్యాపారవేత్తలు పారిశ్రామిక రంగాలలో జరిగే అవకతవకలను దేశ భద్రతకు సంబంధించిన బోఫోర్స్ లాంటి ఎన్నో అక్రమాలను వెలికి తీయడం కోసం ఈ సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడింది ఒక సమాచారాన్ని సేకరించిన తర్వాత దానిని ప్రజల ముందుకు మీడియా ముందుకు తీసుకువచ్చి ఆ సమస్యను ప్రజల మధ్యన తీర్చినట్టైతే సమాచార హక్కు చట్టం అనేది ప్రజలకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది దీనివలన అవినీతి నిర్మూలన ఘనంగా జరుగుతుంది రాజకీయ రంగాలలో కూడా అధికార పార్టీలు చేసే అక్రమాలపై ప్రతిపక్షాలు ప్రతిపక్షాలు చేసిన అవినీతిపై అధికార పక్షాలు ఆర్టిఐ సమాచారాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నప్పటికీ చివరకు ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా మారుతున్నాయని కొంతమంది వాదనలు ఉన్న రాజకీయ రంగాలలో కూడా సమాచార హక్కు చట్టాన్ని బలంగా వాడుతున్నారు అనేది నిజం ఈ దేశంలో అవినీతి వ్యతిరేక పోరాటం చేస్తూ ఎన్నో విజయాలను సాధించిన సంస్థగా సమాచార హక్కు చట్టానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు ఉన్నాయి ఎంత గొప్పది ఈ చట్టాన్ని వేలాదిమంది నిజాయితీగల పౌరులు సామాజిక కార్యకర్తలు జర్నలిస్టులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు ఈ చట్టాన్ని సమాజ ప్రయోజనాల కోసం సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు వారి కృషివలనే అనేక అవినీతి కేసులు వెలుగులోకి వచ్చి ప్రభుత్వాలకు ప్రభుత్వ అధికారులకు జవాబిదారితనం పెరిగింది అందుకే ప్రస్తుతం అవసరమైంది చట్టాన్ని బలహీనపరచడం కాదు చట్టంలోని లొసుగులను సవరించి ఆర్టిఐ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకునే విధానాన్ని మరింత పటిష్టం చేయాలి సమాచారాన్ని పొందిన తర్వాత దుర్వినియోగం చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకునే అవకాశాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తే బాగుంటుందనేది మా అభిప్రాయం సమాచార హక్కు చట్టం అనేది కేవలం ఒక చట్టం కాదు ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచం ప్రజల పన్నుల డబ్బులతో నడిచే ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు ఉన్న పర్యవేక్షణ హక్కు ఇది ప్రత్యేక ఈ ఆయుధం బలహీన పడితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది కాబట్టి నిజమైన సమాజ శ్రేయస్సు కోరే పౌర సమాజం సామాజిక సంఘాలు విద్యార్థి నాయకులు ఉద్యోగ సంఘాలు జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు పౌరులు ప్రజలు ఈ చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉంది వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజాప్రయోజనాల కోసం పార్టీ అని ఉపయోగించాలి రాజ్యాంగం సామాన్యుడికి అందించిన ఈ శక్తివంతమైన ఆయుధాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత సమాచార హక్కు చట్టం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది ఆర్టిఐ ని కాపాడుదాం ప్రజలందరి హక్కును ప్రజాధనాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం ప్రభుత్వ అధికారు లు ఏమైనా తప్పులుగా చేసేటప్పుడు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు మమ్మల్ని ప్రశ్నిస్తారని భయాన్ని కలిగించే విధంగా ఉంటూనే ప్రజాధనాన్ని కాపాడుతుంది ప్రభుత్వాలు తీసుకుని చీకటి జీవోలు వాటి వలన ప్రజలకు కలిగే నష్టాలను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించి ప్రజల లోపల అందరికీ తెలిసే విధంగా బహిర్గతమవుతుందన్న భయంతో ప్రభుత్వాలు కూడా దొంగచాటు జీవోలను తీసుకోకుండా నిరోధించగలుగుతుంది ఈ సమాచార హక్కు చట్టం అనేది ప్రజలకు బ్రహ్మాస్త్రంగా ఉంటుందనేది సత్యం

### సమాచార హక్కు చట్టం 2005 ప్రజలకు ఉపయోగపడుతున్న తీరు

RTI అంటే కేవలం చట్టం కాదు,జ సామాన్యుడి చేతిలో ఉన్న "బ్రహ్మాస్త్రం". దీన్ని వాడి ప్రజలు ఎలా లాభపడుతున్నారో 5 రకాల ఉదాహరణలతో చూద్దాం:

1. వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం – "నా పని ఎందుకు కావట్లేదు?"

ముందు: రేషన్ కార్డ్, పెన్షన్, ఇంటి పట్టా కోసం ఆఫీస్ చుట్టూ ఏళ్లు తిరిగేవాళ్లు. లంచం ఇస్తేనే ఫైల్ కదిలేది.

RTI తర్వాత:

ఉదాహరణ: నాగర్‌కర్నూల్‌లో లక్ష్మి 2 ఏళ్లుగా వితంతు పెన్షన్ రాలేదు. RTI పెట్టి "నా ఫైల్ ప్రస్తుత స్థితి ఏంటి? ఎవరి దగ్గర పెండింగ్‌లో ఉంది?" అని అడిగింది. 10 రోజుల్లోనే వీ=ా ఆఫీస్ నుండి ఫోన్ వచ్చింది. 15వ రోజు పెన్షన్ మంజూరైంది.

ఎందుకు పనిచేసింది: సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు కోరితే మనకు కావలసిన ఫైల్ ఎక్కడ ఆగిందో అధికారి పేరుతో సహా బయటకు వస్తుంది. దాంతో వాళ్లు భయపడి వెంటనే పని చేస్తారు.

2. అవినీతి బయటపెట్టడం – "ప్రజల సొమ్ము ఎక్కడికి పోయింది?"

ముందు: కాంట్రాక్టర్, నాయకుడు కలిసి బిల్లులు పెంచి దోచుకున్నా ఎవరికీ తెలిసేది కాదు. కానీ ప్రస్తుతం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు పెట్టి మనం అవినీతికి పాల్పడితే దొరికిపోతాము సస్పెండ్ అవుతాము శిక్ష పడుతుంది అనే భయం చాలామంది అధికారులు మార్పులు తీసుకొచ్చింది దీని ద్వారా అవినీతిని వెలిగి తీయడానికి ఉపయోగపడుతుంది

RTI తర్వాత:

: దేశంలోనే కొన్ని మున్సిపాలిటీలలో గ్రామాలలో ఒక కాలనీ రోడ్డు కోసం ?2 కోట్లు మంజూరు అయ్యాయి. కానీ రోడ్డు వేసింది లేదు. అక్కడి కుర్రాళ్లు RTI పెట్టి "బిల్లులు, వర్క్ ఆర్డర్, మెజర్మెంట్ బుక్" అడిగారు. అందులో రోడ్డు వేయకుండానే బిల్లు డ్రా చేసినట్లు దొరికింది. కాంట్రాక్టర్ సస్పెండ్ అయ్యాడు, రోడ్డు కొత్తగా వేశారు. ప్రతి అధికారి పట్ల నిబద్ధతతో కూడిన ప్రశ్నించే తత్వం వస్తుందనేది సత్యం

ఎందుకు పనిచేసింది: ప్రతి పైసాకు లెక్క అడిగే హక్కు RTI ఇచ్చింది.

3. ప్రభుత్వ పథకాల నాణ్యత పెరగడం – "స్కూల్‌లో పిల్లలకు అన్నం పెట్టిన ఖర్చుల వివరాల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరైనా దరఖాస్తు చేస్తారని భయంతో సరైన సమయంలో నాణ్యతతో కూడుకున్నటువంటి మెనూ సరిగా అమలు చేస్తున్నారు

ముందు: మధ్యాహ్న భోజనంలో పురుగుల అన్నం పెట్టినా, టీచర్లు రాకున్నా ఎవరూ అడిగేవాళ్లు కాదు. కానీ సమాచార హక్కు చట్టం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా సక్రమంగా విధులకు హాజరవుతున్నారు విధి నిర్వహణలో ఎటువంటి అవకతవక లేకుండా జాగ్రత్త పడుతున్నారు

RTI తర్వాత:

కొన్ని జిల్లాలలో ఒక గ్రామస్తుడు RTI ద్వారా "మా స్కూల్‌లో గత 3 నెలల మధ్యాహ్న భోజనం మెనూ ఏంటి? ఎంత మంది పిల్లలు తిన్నారు? ఎంత సరుకు కొన్నారు?" అని అడిగాడు. రికార్డులు తప్పుగా ఉన్నాయి. ఙజూా విచారణ జరిపి ఎవీపై చర్య తీసుకున్నాడు. ఇప్పుడు అక్కడ మెనూ ప్రకారం కరెక్ట్‌గా పెడుతున్నారు.

ఎందుకు పనిచేసింది: "ఎవరైనా అడుగుతారు" అనే భయం వల్లనే అధికారులు సక్రమంగా పని చేస్తున్నారు.

4. పాలసీలు మార్చడం – "తప్పుడు చట్టాలు ఆగిపోవడం"

ముందు: ప్రభుత్వం ప్రజలకు నష్టం చేసే జీవోలు సీక్రెట్‌గా తెచ్చేది. సమాచార హక్కు చట్టం వచ్చిన తర్వాత సీక్రెట్ గా జీవోలు ఎలాంటివి కూడా తేవాలన్నా భయపడుతున్నారు

RTI తర్వాత:

ఉదాహరణ: హౌసింగ్ సొసైటీ" కుంభకోణం. ముంబైలో కార్గిల్ వీరుల కోసం కేటాయించిన స్థలాన్ని నాయకులు, అధికారులు కొట్టేశారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ఫైల్ నోటింగ్స్ బయటకు తీసి ప్రెస్‌కి ఇచ్చారు. 3 మంది ముఖ్యమంత్రులు, ఆర్మీ అధికారులు దొరికిపోయారు. CBI కేసు నమోదైంది.

ఎందుకు పనిచేసింది: ఫైల్ నోటింగ్స్ = ఎవరు, ఎప్పుడు, ఎందుకు సంతకం పెట్టారు అనేది సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు వస్తుంది.

5. సామాజిక స్పృహ పెరగడం – "ప్రశ్నించే ధైర్యం"

ఒకప్పుడు "గవర్నమెంట్ ఆఫీస్ అంటే భయం". ఇప్పుడు 10వ తరగతి పిల్లాడు కూడా "సార్, మా లైబ్రరీకి వచ్చిన పుస్తకాల లిస్ట్ RTIలో అడుగుతా" అంటున్నాడు.

తెలంగాణలో లెక్క: 2023-24లో ఒక్క తెలంగాణలోనే 1.8 లక్షల =× అప్లికేషన్లు పడ్డాయి. అందులో 70% పల్లెటూరి నుండే.

### సమాచార హక్కు చట్టం వల్ల వచ్చిన 3 పెద్ద మార్పులు

ముందు ఇప్పుడు సమాచార హక్కు చట్టం ద్వారా మీరు కోరిన సమాచారానికి సంబంధించిన ఫైల్ కనిపించట్లేదు"ఫైల్ నెంబర్ చెప్పండి, అనే విషయాలు చెప్పకుండా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుంది సమాచార హక్కు చట్టం ద్వారా ఎలాంటి సమాచారాన్ని సేకరించాలన్న అధికారులు

30 రోజుల్లో జవాబు ఇవ్వకపోతే ఫైన్ పడుతుంది "ప్రతి నిర్ణయానికి కారణం రాతపూర్వకంగా ఉండాలి" RTI అనేది "తాయెత్తు" కాదు. దరఖాస్తు పెట్టినంత మాత్రాన అన్ని సమస్యలు తీరవు. కానీ ప్రశ్నించే శక్తి ఇస్తుంది. అధికారి తలుపు తట్టే ధైర్యం ఇస్తుంది.

**ఏటి ఆంజనేయులు**
**మెదక్ పార్లమెంట్ కంటెస్టడీ ఎంపీ**
**మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ ఎంపీ**
**సామాజిక ఉద్యమ నేత అంబేద్కరీస్టు**